# TET_JULY_2024_ 2A _Maths&Science_EM&TM
# 16.10.2024_Morning_Session-1

1. Development involves a movement from whole to parts and back to whole, aimed for the ultimate consequences of development.” This applies to the principle of

   1. Inter relationship
   2. Spiral and linear
   3. Integration
   4. Predictability

   “అభివృద్ధి యొక్క అంతిమ పరిణామాలను లక్ష్యంగా చేసుకుని, అభివృద్ధి కదలిక అనేది మొత్తం నుంచి భాగాలకు మరియు తిరిగి మొత్తానికి జరుగుతుంది.” ఇది ఈ సూత్రానికి వర్తిస్తుంది.

   1. పరస్పర సంబంధం
   2. సర్పిల (మురి) మరియు సరళ
   3. సమైక్య / ఏకీకరణ
   4. ప్రాగుక్తీకరణ

2. Early childhood stage is also known as

a. toy age

b. troublesome age

c. pre-gang age

1. a only

2. b only

3. a and b only

4. a, b and c

పూర్వ బాల్యదశను ఇలా కూడా అంటారు

a. బొమ్మల వయస్సు

b. సమస్యాత్మకమైన వయస్సు

c. పూర్వ ముఠా వయస్సు

1. a మాత్రమే

2. b మాత్రమే

3. a మరియు b మాత్రమే

4. a, b మరియు c

3. As per Piaget's theory of cognitive development the process "Assimilation" means

1. Fitting of the new information into previously established cognitive structures
2. Alteration of existing cognitive structures
3. Maintaining balance between child and his changing environment
4. Storing the information in a proper way

పియాజే యొక్క సంజ్ఞానాత్మక అభివృద్ధి సిద్ధాంతం ప్రకారం, 'సాంశీకరణం' అనగా

1. ముందుగా స్థాపించబడిన సంజ్ఞానాత్మక నిర్మాణాలకు అనుగుణంగా కొత్త సమాచారాన్ని చేర్చడం
2. ప్రస్తుతం ఉన్న సంజ్ఞానాత్మక నిర్మాణాలను మార్పు చేయటం
3. శిశువుకి, మారుతున్న అతని పరిసరాలకు మధ్య సమతుల్యతను నిర్వహించటం
4. సమాచారాన్ని తగినరీతిలో నిక్షిప్తం చేయటం

4. According to Erikson's psychosocial development theory, the stage of trust Vs mistrust is between

   1. 1 to 3 years
   2. Birth to 1 year
   3. 3 to 6 years
   4. 6 to 12 years

   ఎరిక్సన్ మనో సాంఘిక వికాస సిద్ధాంతం ప్రకారం, 'నమ్మకం Vs అపనమ్మకం' దశ ఈ మధ్యలో ఉంటుంది

   1. 1 నుండి 3 సంవత్సరాలు
   2. పుట్టుక నుండి 1 సంవత్సరం
   3. 3 నుండి 6 సంవత్సరాలు
   4. 6 నుండి 12 సంవత్సరాలు

5. One among the following differs from others with regard to factors of attention

   1. Repetition of stimulus
   2. Intensity of stimulus
   3. Moods and attitudes
   4. Contrast, change and variety

   అవధాన కారకాలకు సంబంధించి ఈ క్రింది వానిలో ఒకటి మిగతా వాటికంటే భిన్నమైనది

   1. ఉద్దీపన పునరావృతం
   2. ఉద్దీపన తీవ్రత
   3. చిత్తవృత్తులు మరియు వైఖరులు
   4. విరుద్ధత, మార్పు, వైవిధ్యత

6. The second step in the process of memory is

   1. Recognition
   2. Recall
   3. Retention
   4. Relearning

   స్మృతి ప్రక్రియలో రెండవ సోపానం

   1. గుర్తింపు
   2. పునఃస్మరణ
   3. ధారణ
   4. పునరభ్యసనం

7. One of the following is not related to the 'Instructional order' proposed by Bruner in his discovery learning theory.

   1. Iconic Method
   2. Symbolic Method
   3. Cognitive Method
   4. Enactive Method

   బ్రూనర్ ప్రతిపాదించిన ఆవిష్కరణ అభ్యసన సిద్ధాంతంలోని బోధనాక్రమానికి సంబంధం లేనిది

   1. చిత్ర - ప్రతిమ పద్ధతి
   2. ప్రతీకాత్మక పద్ధతి
   3. సంజ్ఞానాత్మక పద్ధతి
   4. క్రియాత్మక పద్ధతి

8. A stimulus which elicits an innate reflective response is

A. Unconditioned

B. Conditioned

1. A only
2. B only
3. A and B
4. None of A and B

అసంకల్పిత ప్రతిస్పందనను రాబట్టే ఉద్దీపన

A. సహజ ఉద్దీపన

B. నిబంధిత ఉద్దీపన

1. A మాత్రమే
2. B మాత్రమే
3. A మరియు B
4. A కానీ B కానీ కాదు

9. The individuals of a group behave in the same way. This is called

1. Group mind
2. Group structure
3. Group behaviour
4. Group norms

సమూహంలోని వ్యక్తులు ఒకే విధంగా ప్రవర్తిస్తుంటారు. దీనిని ఇలా అంటారు.

1. సామూహిక ఆలోచన
2. సామూహిక నిర్మాణం
3. సామూహిక ప్రవర్తన
4. సామూహిక ప్రమాణాలు

10. The major role in Non-directive counselling is

a. client

b. counsellor

c. problem

1. a only

2. b only

3. a and b only

4. c only

అనిర్దేశిక మంత్రణంలో ప్రధాన పాత్ర కలది

a. క్లయింట్ (సహాయార్థి)

b. మంత్రకుడు

c. సమస్య

1. a మాత్రమే

2. b మాత్రమే

3. a మరియు b మాత్రమే

4. c మాత్రమే

11. The smallest and fundamental unit of computer Data is

1. BYTE

2. BIT

3. Nibble

4. Cube

కంప్యూటర్ డేటా యొక్క అతి చిన్న, ప్రాథమిక యూనిట్

1. బైట్

2. బిట్

3. నిబిల్

4. క్యూబ్

12. The one which is not an internet browser

1. Internet explorer
2. Yahoo explorer
3. Google chrome
4. Microsoft edge

ఇంటర్నెట్ బ్రౌజర్ కానిది

1. ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్
2. యాహూ ఎక్స్ప్లోరర్
3. గూగుల్ క్రోమ్
4. మైక్రోసాఫ్ట్ ఎడ్జ్

13. The factor among the following which is not useful to face frustration

1. Admitting the mistakes
2. Having self-concept
3. High desire level
4. Exertion beyond strength

కింది వానిలో కుంఠనాన్ని ఎదుర్కోవటంలో ఉపయోగపడని కారకం

1. తప్పులను ఒప్పుకోవడం
2. స్వీయ భావన కలిగి ఉండటం
3. కాంక్షస్థాయి ఎక్కువగా ఉండటం
4. శక్తికి మించి శ్రమపడటం

14. Among blocks to creativity, one of the following belong to 'Emotional blocks'.

1. Excessive Reliance on authority
2. Imposition of self - restrictions
3. Emphasis on obedience
4. Ambiguity and uncertainty

క్రింది వానిలో ఒకటి, సృజనాత్మకత అవరోధాలలోని 'ఉద్వేగ అవరోధానికి' చెందినది.

1. అధికారంపై అధికంగా ఆధారపడటం
2. స్వీయ నియంత్రణ విధించటం
3. విధేయతపై ఉద్ఘాటన
4. సందిగ్ధత, అనిశ్చితి

15. Binet Scale of tests of intelligence is

1. Verbal, individual test of intelligence.
2. Non-verbal, individual test of intelligence.
3. Verbal, group test of intelligence.
4. Non-verbal, group test of intelligence.

ప్రజ్ఞా పరీక్షలలో బినె మాపనం అనేది

1. శాబ్దిక, వ్యక్తి ప్రజ్ఞా పరీక్ష
2. అశాబ్దిక, వ్యక్తి ప్రజ్ఞా పరీక్ష
3. శాబ్దిక, సామూహిక ప్రజ్ఞా పరీక్ష
4. అశాబ్దిక, సమూహిక ప్రజ్ఞా పరీక్ష

16. Study of a phenomenon in controlled situation is called
   1. Case study
   2. Observation
   3. Experiment
   4. Introspection

   ఒక దృగ్విషయాన్ని నియంత్రింత పరిస్థితులలో అధ్యయనం చేయటాన్ని ఇలా అంటారు.
   1. వ్యక్తి అధ్యయనం
   2. పరిశీలన
   3. ప్రయోగం
   4. అంతఃపరీక్షణ

17. This section of RTE - 2009 states that child should be admitted in school even though T.C is not available
   1. Section - 5
   2. Section - 4
   3. Section - 3
   4. Section - 1

   RTE - 2009కు సంబంధించి T.C లేనప్పటికీ విద్యార్థిని పాఠశాలలో చేర్చుకోవాలి అని తెలియజేసే సెక్షన్
   1. సెక్షన్ - 5
   2. సెక్షన్ - 4
   3. సెక్షన్ - 3
   4. సెక్షన్ - 1

18. The objective test of personality assessment

1. Personality inventories
2. Questionnaire
3. Case history
4. Interview

మూర్తిమత్వ అంచనా పరీక్షలలో విషయగత పద్ధతి

1. మూర్తిమత్వ శోధికలు
2. ప్రశ్నావళి
3. వ్యక్తి చరిత్ర
4. పరిపృచ్ఛ (ఇంటర్వ్యూ)

19. In the consideration of various alternatives in search of critical problem solving approaches, the thinking involved is

1. Abstract
2. Concrete
3. Convergent
4. Logical

క్లిష్టమైన సమస్యాపరిష్కార మార్గాన్వేషణలో వివిధ ప్రత్యామ్నాయాలను పరిగణించటంలో ఈ రకమైన ఆలోచన ఇమిడి ఉంటుంది

1. అమూర్త
2. మూర్త
3. సమైక్య
4. హేతుబద్ధ

20. Adjustment is a continuous demand because

a. Change in the environment is inevitable

b. Many Social needs get satisfied

c. Social competencies get established

1. a only
2. b only
3. a and b only
4. a, b and c

సర్దుబాటు అనేది నిరంతర అవసరం ఎందువలననగా

a. పరిసరాలలో మార్పు అనివార్యం

b. అనేక సామాజిక అవసరాలు సంతృప్తి చెందుతాయి

c. సామాజిక సామర్థ్యాలు స్థిరపరచబడతాయి

1. a మాత్రమే
2. b మాత్రమే
3. a మరియు b మాత్రమే
4. a, b మరియు c

21. The initial context where the child's emotional life unfolds

1. The attachment with caregivers
2. When able to speak correct language
3. When begins to play with peers
4. When learns to differentiate between right and wrong

శిశువు యొక్క భావోద్వేగ జీవితం ఆవిష్కరించబడే మొదటి సందర్భం

1. సంరక్షులతో అనుబంధం
2. సరైన భాష మాట్లాడగలిగినప్పుడు
3. తోటివారితో ఆడటం ప్రారంభించినప్పుడు
4. సరియైన, సరికాని వాటి మధ్య భేదమును గుర్తించ గలిగినప్పుడు

22. The number of items that the test of Verbal reasoning of DAT (Differential Aptitude Test) contains

DAT (భేదాత్మక సహజ సామర్థ్య పరీక్ష) కి చెందిన శాబ్దిక వివేచన పరీక్షలోని అంశాల సంఖ్య

1. 50
2. 60
3. 40
4. 100

23. Incorrect statement with respect to Interest among the following is

1. It is collective
2. It is like staying on one topic
3. A state of being involved with concentration on one subject
4. A state of immersing willingly in one subject

ఈ క్రింది వానిలో అభిరుచికి సంబంధించి సరికాని వాక్యం

1. ఇది సామూహికమైనది
2. ఇది ఒక అంశంపై ఉండే ఇష్టం
3. ఒక అంశంపై ఏకాగ్రతతో పాల్గొనే స్థితి
4. ఒక అంశంపై ఇష్టపూర్వకంగా నిమగ్నమయ్యే స్థితి

24. The Social distance scale was developed by

1. Likert
2. Gattman
3. Bogardus
4. Thurstone

సాంఘిక అంతరాల మాపనిని రూపొందించింది

1. లైకర్ట్
2. గట్‌మన్
3. బొగార్డస్
4. థర్‌స్టన్

25. Among the factors that influence growth and development, the economic and social status of family is

1. Internal factor
2. Emotional factor
3. Constitutional factor
4. External factor

పెరుగుదల, వికాసాన్ని ప్రభావితం చేసే కారకాలలో కుటుంబ ఆర్థిక మరియు సాంఘిక హోదా అనేది

1. అంతర్గత కారకం
2. భావోద్వేగ కారకం
3. జన్మసిద్ధమైన కారకం
4. బాహ్యకారకం

26. Among Goleman's five components of emotional intelligence, 'Self-regulation' means

1. Knowing what one is feeling at any given time
2. Controlling or redirecting one's emotions
3. Perseverance to face obstacles
4. Utilizing emotional factors to achieve goals

గోల్‌మన్ తెలిపిన భావోద్వేగ ప్రజ్ఞ యొక్క 5 కారకాలలో 'స్వీయ - నియంత్రణ' అనగా

1. ఏ సమయంలోనైనా ఒకరు ఏమి భావిస్తున్నారు అని తెలుసుకోవటం
2. తమ భావోద్వేగాలను దారి మళ్ళించటం లేదా నియంత్రించటం
3. అడ్డంకులను ఎదుర్కొనే పట్టుదల
4. లక్ష్యాలను సాధించడానికి భావోద్వేగ కారకాలను ఉపయోగించటం

27. Conflicts are classified into 4 types by

1. All port
2. Kurt Lewin
3. Freud
4. Cattell

సంఘర్షణలను 4 రకాలుగా విభజించినది

1. ఆల్ పోర్ట్
2. కర్ట్ లెవిన్
3. ఫ్రాయిడ్
4. కాటిల్

28. One of the following is not the characteristic feature of individuals with 'Pyknic' type of personality

1. Sociable
2. Easy going
3. Sensitive
4. Fat body

క్రింది వానిలో ఒకటి 'పీపరకాయులు' (Pyknic) మూర్తిమత్వం కలిగిన వ్యక్తుల లక్షణం కాదు

1. కలుపుగోలుతనం
2. ప్రతి విషయాన్ని తేలికగా తీసుకోవడం
3. సున్నితత్వం
4. లావు శరీరం

29. The operant conditioning theory is proposed by

1. Pavlov
2. Skinner
3. Thorndike
4. Kohler

కార్యసాధక నిబంధన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది

1. పావ్‌లోవ్
2. స్కిన్నర్
3. థారన్‌డైక్
4. కోహ్లర్

30. If a student believes the work is important and enjoys doing the work, this kind of motivation is

1. Intrinsic
2. Extrinsic
3. Concrete
4. Achievement

ఒక విద్యార్థి ఒక పనిని ప్రాముఖ్యంగా నమ్మి, ఆపని చేయటంలో ఆనందం పొందితే, ఆ ప్రేరణ

1. అంతర్గత
2. బహిర్గత
3. మూర్త
4. సాధన

31. మన దస్తూరీ గుండ్రంగాను, అందంగాను అమరడానికి చాలా కాలం పట్టింది. ఇప్పటి అక్షర సమామ్నాయం స్వరూపం చూచి ఇది మొదటి నుంచి ఆణిముత్యాలకోవ అని ఎవరూ అనుకోరాదు. ఎన్నో వంకరటింకర గీతలు రాతిబండలమీద, రాగిరేకులమీద, తాటాకులమీద, రాపాడిరాపాడి ఇప్పటి స్వరూపం తీర్చుకొన్నాయి. ఈ పరిణామానికి దాదాపు రెండువేల యేండ్లు పట్టింది.

ఆణిముత్యాల కోవ అంటే?

1. గుండ్రని ముత్యాల గుంపు
2. తెల్లని ముత్యాల గుంపు
3. గుండ్రని ముత్యాల హారం
4. తెల్లని ముత్యాల హారం

32. ఈ భాషకు ఆంధ్రము, తెనుగు, తెలుగు అను పేర్లు చెల్లు చున్నవి. వీనిలో మొదటి రెండును జాతిని, మూడవది దేశమును బోధించునవిగా ప్రథమున పుట్టినట్లిదివరలో చర్చింపనైనది. ఈనాడీ శబ్దములన్నియు ఆంధ్రజాతికిని, ఆంధ్ర భాషకును సమానముగ వర్తించుచున్నవి. ప్రాచీనాంధ్రులు ఆర్యక్షత్రియ సంతతి వారగుటచే వీరు ప్రాకృతము మాతృభాషగా గల వారుగానుండిరి.

పై గద్యం ఆధారంగా సరికానిది

1. తెలుగు అనే పదం కేవలం జాతివాచకం
2. ఆంధ్రము, తెనుగు పదాలు జాతిని సూచిస్తాయి
3. ప్రాచీనాంధ్రుల మాతృభాష ప్రాకృతం
4. ప్రాచీనాంధ్రులు ఆర్యక్షత్రియ సంతతివారు

33. వన జలకేళీ రవి శశి
తనయోదయ మంత్రగతి రతక్షితిపరణాం
బునిధి మధు ఋతు పురోద్వా
హ నగ విరహ దూత్య వర్ణనాష్టాదశముల్

పై పద్యంలో గల వర్ణనల సంఖ్య

1. 8
2. 18
3. 28
4. 58

34. దీనుం డైనను శాత్రవుఁ
డైనన్ శరణనుచు వేఁడు నపుడు ప్రియత న
మ్మానవుని కోర్కెఁ దీర్చిన
వాని సుజనుఁడండ్రు బుధులు వసుధఁ గుమారా!

ఈ పద్యంలో ఈ విషయాన్ని చెప్పారు

1. శరణు కోరిన వారిని రక్షించాలి
2. శరణు కోరిన వారిని శిక్షించాలి
3. ఎవరినీ శరణు కోరకూడదు
4. శరణు కోరిన వారు మరణిస్తారు

35. "కన్నీటి ముత్యాలతో ఆశీర్వాదం అందుకొంటున్న ఆ కుర్రవాడు ఎంత ధన్యుడో!" ఈ వాక్యంలోని అలంకారం

1. అతిశయోక్తి
2. రూపకం
3. ఉపమా
4. ఉత్ప్రేక్ష

36. "వ్యాసుడు, బాదరాయణుడు" పదాలకు పర్యాయపదం

1. రావణాసురుడు
2. పరశురాముడు
3. పారాశర్యుడు
4. విభీషణుడు

37. "శాస్త్రీయ పరిశీలన" ఇతివృత్తంగా కలిగిన పాఠం

1. జానపదుని జాబు
2. మాణిక్య వీణ
3. చిత్రగ్రీవం
4. మా ప్రయత్నం

38. "పాదం, పద్యపాదం, కిరణం" పదాలు నానార్థాలుగా గల పదం

1. శరణం
2. చరణం
3. హరణం
4. భరణం

39. కాలక్రమంలో స్వల్పమైపోయేది - వ్యుత్పత్త్యర్థ పదం

1. కరి
2. ఝరి
3. బరి
4. తరి

40. "అబ్బురము" ఈ పదానికి ప్రకృతి

1. బుద్బుధము
2. ఆశ్చర్యము
3. అద్భుతము
4. అభ్రము

41. "కల్లోలమగు" అనే అర్థాన్నిచ్చే జాతీయం

1. అట్టుపుట్టానవాలు
2. అడుగుమాడిపోవు
3. అట్టుడికి పోవడం
4. కన్నులనిప్పురాలు

42. 'అమ్మబోతే అడవి కొనబోతే కొరివి' అనేది

1. పొడుపుకథ
2. జాతీయం
3. కళారూపం
4. సామెత

43. "ప్రపంచ సాహిత్యంలో కన్యాశుల్కం వంటి నాటకం లేదు" అన్నది

1. గిడుగు
2. ఆత్రేయ
3. ఆరుద్ర
4. శ్రీ శ్రీ

44. "రోలు పోయి మద్దెలతో మొరపెట్టుకున్నట్టు" అనే అర్థం వచ్చే సంస్కృత న్యాయం

1. గుడోపల న్యాయం
2. ఛురికకూష్మాండ న్యాయం
3. నౌకశకట న్యాయం
4. ఉలూఖల మండన్యాయం

45. "నట్టిల్లు" పదంలోని సంధి

1. ఆమ్రేడిత సంధి
2. ద్విరుక్తటకార సంధి
3. టుగాగమ సంధి
4. సరళాదేశ సంధి

46. విశేషణ, విశేష్యాలతో ఏర్పడే సమాసం

1. కర్మధారయ సమాసం
2. తత్పురుష సమాసం
3. అవ్యయీభావ సమాసం
4. బహువ్రీహి సమాసం

47. "హితైషులు" పదానికి అర్థం

1. ఎగతాళి చేసే వాళ్ళు
2. అవమానించే వాళ్ళు
3. కీడుకోరే వాళ్ళు
4. మేలుకోరే వాళ్ళు

48. దీపం వెలిగిస్తే చీకటి పోతుంది. ఇది ఈ వాక్యం

1. క్త్వార్థక వాక్యం
2. శత్రర్థక వాక్యం
3. చేదర్థక వాక్యం
4. అప్యర్థక వాక్యం

49. "మాపూర్వులు గ్రామదేవతా పూజారులు" అని ఆశావాది అన్నాడు. ఈ వాక్యానికి పరోక్ష కథనం

1. వారి పూర్వులు గ్రామదేవతా పూజారులేయని ఆశావాది అనలేదు.
2. తమ పూర్వులు గ్రామదేవతా పూజారులు కాదని ఆశావాది అన్నాడు.
3. తమ పూర్వులు గ్రామదేవతా పూజారులని ఆశావాది అన్నాడు.
4. వారి పూర్వులు గ్రామదేవతా పూజారులు కాగలరని ఆశావాది అన్నాడు.

50. "తొలి తెలుగు కథానిక"

1. ఓ పువ్వుపూసింది
2. గాలివాన
3. దిద్దుబాటు
4. ఎంపు

51. ఒక గొప్ప వ్యక్తిని ప్రశ్నలు అడగడం ద్వారా సమాచారాన్ని సేకరించడం

1. ముఖాముఖి
2. జీవిత చరిత్ర
3. చర్చాగోష్ఠి
4. ప్రహసనం

52. శ్రీ కాళహస్తీశ్వర శతక కర్త ధూర్జటి కాలం

1. 15వ శతాబ్దం
2. 19వ శతాబ్దం
3. 18వ శతాబ్దం
4. 16వ శతాబ్దం

53. కింది వాటిలో ఏకాక్షరగణం గల పద్యం

1. ఉత్పలమాల
2. శార్దూలం
3. మత్తేభం
4. చంపకమాల

54. గాంధీ మహాత్ముడు ఏర్పరచిన ఆదర్శ నగరం

1. పోచంపల్లి
2. అలహాబాద్
3. సేవాగ్రామ్
4. నందిగ్రామ్

55. “ఊర్మిళ లక్ష్మణుడిని చూసి సంతోషించింది.” ఈ వాక్యం

1. అకర్మకం
2. సకర్మకం
3. ద్వికర్మకం
4. త్రికర్మకం

56. మాణిక్యవీణ కవితను విద్వాన్ విశ్వం రచించాడు. ఈ వాక్యానికి కర్మణి వాక్యం

1. మాణిక్యవీణ కవిత విద్వాన్ విశ్వం రచించాడు
2. విద్వాన్ విశ్వం చేత మాణిక్యవీణ కవిత రచించబడింది.
3. విద్వాన్ విశ్వం మాణిక్యవీణ కవితను రచించెను.
4. మాణిక్యవీణ కవితను విద్వాన్ విశ్వం చేత రచించబడలేదు.

57. పిల్లల కోసం పుస్తకాలు రాసి ‘బాలబంధు’గా ప్రసిద్ధి చెందినవారు.

1. దంతుర్తి శర్మ
2. సత్యం శంకరమంచి
3. బాడిగ వెంకట నరసింహారావు
4. మధురాంతకం రాజారాం

58. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| అ. | ప్రథమ పురుష ఏకవచనం | య. | నీవు |
| ఆ. | మధ్యమ పురుష ఏకవచనం | ర. | వారు |
| ఇ. | ప్రథమ పురుష బహువచనం | ల. | మేము |
| ఈ. | ఉత్తమ పురుష బహువచనం | వ. | అతడు |

1. అ-ల, ఆ-య, ఇ-ర, ఈ-వ
2. అ-వ, ఆ-య, ఇ-ల, ఈ-ర
3. అ-వ, ఆ-య, ఇ-ర, ఈ-ల
4. అ-వ, ఆ-ర, ఇ-ల, ఈ-య

59. పెట్టుబడిదారీ వ్యవస్థపై ఆత్రేయ రాసిన నాటకం

1. నిజం
2. కీర్తిశేషులు
3. మణికిరీటం
4. కప్పలు

60. జనవరి 26 గణతంత్ర దినోత్సవం - ఈ వాక్యం

1. విధ్యర్థకం
2. సంభావనార్థకం
3. సంశ్లేషార్థకం
4. నిశ్చయార్థకం

61. Hours later, when grandmother had wrapped her in a shawl and rocked her in the rocking chair, the child <u>clung</u> to her soft body.

Choose the meaning of the word 'clung'.

1. to do things badly.
2. to stuck to somebody
3. to join something
4. to clone an animal

62. The artist was known for his <u>meticulous</u> attention to detail in every painting.

Choose the antonym for 'meticulous' in the sentence:

1. careful
2. precise
3. exact
4. hasty

63. Choose the meaning of 'work on':

1. to improve
2. to abandon
3. to ignore
4. to complete

64. Identify the sentence with correct punctuation.

1. She wore a beautiful, silk dress.
2. She wore a beautiful silk dress.
3. She wore a beautiful, silk, saree.
4. She wore, a beautiful, silk saree.

65. ________ your question, the answer is ‘yes’.

Choose the correct preposition that fits the blank.

1. In addition to
2. In back of
3. With respect to
4. Thanks to

66. We waited ________ midnight.

Choose the option that can be used to fill the blank.

1. in front of
2. underneath
3. prior to
4. up until

67. The following sentence is NOT in the Present Perfect Continuous tense:

1. They have finished the project.
2. He has been reading a book for two hours.
3. They have been studying since morning.
4. I have been working on this project for a month.

68. Identify the structure of a positive sentence in the present perfect tense:

1. Subject + was / were + verb + ing + rest of the sentence
2. Subject + will + base form of the verb + rest of the sentence.
3. Subject + have / has + Past Participle + rest of the sentence
4. Subject + is / am / are + verb + ing + rest of the sentence

69. Alphabetical ordering provides the following advantage when updating a dictionary

1. It allows for easy removal of outdated words.
2. It makes easier to insert new words into the correct location
3. It helps in translating words into other languages.
4. It allows duplicate entries.

70. Select the sentence that can be used for transaction:

1. How much does this cost?
2. What a beautiful flower!
3. She is writing an essay.
4. Please sit down.

71. Identify the grammatically correct sentence:

1. Ask him to sit besides me.
2. Ask him to sit beside me.
3. Ask him to sit beside with me.
4. Ask him to sit beside of me.

72. Choose the correct example of an exclamatory sentence:

1. What time does the train arrive?
2. Please help me with this.
3. Wow, that’s incredible!
4. She is a wonderful singer

73. The proposal was well received. _______, it met all the requirements set by the committee.

Choose the option that fits the blanks.

1. Nevertheless
2. As a result
3. Whenever
4. However

74. You ________ complete the form before submitting it.

Choose the modal verb to express necessity.

1. must
2. would
3. could
4. can

75. 3 years _________ not considered optimum to go to school.

Choose the correct verb that fits the blank.

1. are
2. is
3. was
4. were

76. If I were a minister, I would change your life.

Choose the type of conditional sentence

1. Zero conditional
2. First conditional
3. Second conditional
4. Third conditional

77. Identify the prefix that changes the meaning of ‘legal’ to ‘not legal’

    1. dis -
    2. il -
    3. in -
    4. pre -

78. Identify the idiom that means “to have a lot of responsibilities or problems”.

    1. to bring home the bacon
    2. to be under the weather.
    3. to get cold feet.
    4. to have a lot on one’s plate.

79. Identify the type of adjective in the sentence.

    This is the best chocolate cake I have ever tasted.

    1. demonstrative adjective
    2. comparative adjective
    3. superlative adjective
    4. quantitative adjective

80. Identify the sentence that uses a coordinating conjunction to show contrast:

    1. She likes coffee, and she likes tea.
    2. I want to go, but I have to work.
    3. He is tall, so he can reach the shelf.
    4. They went to the park, for it was sunny day.

81. Change the following active voice sentence to passive voice.

The chef prepares the meals every day.

1. The meals are prepared by the chef every day.
2. The meals were prepared by the chef every day.
3. The chef is preparing the meals every day.
4. The meals had been preparing the chef every day.

82. Choose the one word substitute for “a person who gives opinions about movies or books.”

1. Editor
2. Publisher
3. Author
4. Critic

83. The primary purpose of writing a diary entry is:

1. to record daily events and personal reflections.
2. to keep track of appointments
3. to plan upcoming projects
4. to write official correspondence

84. The main points in the body of a speech script should be structured:

1. randomly, based on how they come to mind.
2. in a logical order with clear transitions between points.
3. only in the order they are found in research.
4. by length, with the longest point first.

85. Select the sentence where the definite article is used before names of newspapers and magazines:

1. The Indian Airways
2. The Times of India
3. The boy who is reading a magazine
4. The girl who is selling newspapers

86. Choose the correct indirect speech for the sentence:

She said, “I might come”.

1. She said that I might come.
2. She told that I may come.
3. She said that she may come.
4. She said that she might come.

87. Choose the sentence that correctly converts the simple sentence into a complex sentence:

The bag is too heavy for me to lift.

1. The bag is very heavy and I can’t lift it.
2. The bag is heavily but I can lift it.
3. The bag is so heavy that I can’t lift it.
4. I am so heavy to lift the bag.

88. Choose the correct spelling of the word.

1. embodiment
2. embodymant
3. embodimant
4. embodement

89. **Read the following passage.**

Social exclusion affects marginalized groups, including Scheduled Castes, Scheduled Tribes, and other minorities, limiting their access to opportunities and resources. Discrimination and systemic biases perpetuate exclusion, impacting social cohesion and equity. Efforts to promote inclusion and equality are ongoing, but addressing these deeply rooted issues requires sustained commitment.

Identify the groups primarily affected by social exclusion:

1. majorities
2. high – income individuals
3. scheduled castes, scheduled tribes and other minorities
4. government officials.

90. **Read the following passage.**

Social exclusion affects marginalized groups, including Scheduled Castes, Scheduled Tribes, and other minorities, limiting their access to opportunities and resources. Discrimination and systemic biases perpetuate exclusion, impacting social cohesion and equity. Efforts to promote inclusion and equality are ongoing, but addressing these deeply rooted issues requires sustained commitment.

Addressing social exclusion requires _________ commitment.

1. temporary
2. sustained
3. minimal
4. short-term

91. The value of $3x^2 - 1$ at $x = \frac{-1}{\sqrt{3}}$ is

$x = \frac{-1}{\sqrt{3}}$ వద్ద $3x^2 - 1$ విలువ

1. 0
2. 1
3. −1
4. 3

92. Product of prime factors of 792 is expressed as $a^3 \times b^2 \times c$ then a + b + c

792 యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంను $a^3 \times b^2 \times c$ గా వ్యక్తపరిచిన, a + b + c యొక్క విలువ

1. 28
2. 23
3. 19
4. 16

93. Match the following


జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (a) | $\{x : x^2 - 4x + 4 = 0\}$ | (i) | $\{-2, -1\}$ |
| (b) | $\{x : x^2 - 4 = 0, x \in Z\}$ | (ii) | $\{-2, -1, 0\}$ |
| (c) | $\{x : -2 \le x < 0, x \in Z\}$ | (iii) | $\{-2, 2\}$ |
| | | (iv) | $\{ 2 \}$ |

1. a-iii, b-iv, c-i
2. a-iv, b-iii, c-i
3. a-iii, b-iv, c-ii
4. a-iv, b-iii, c-ii

94. In the figure if $\angle ABC = 69°$, $\angle ACB=31°$ then $\frac{1}{2}(\angle BAC + \angle BDC) =$

ప్రక్క పటంలో $\angle ABC = 69°$, $\angle ACB=31°$ అయితే $\frac{1}{2}(\angle BAC + \angle BDC) =$




1. 80°
2. 160°
3. 90°
4. 180°

95. Providing @150 grams of Rice to each student in Midday Meal Scheme is an application of the following Central tendency value

1. Median
2. Mode
3. Mean
4. Range

ప్రతీ విద్యార్థికీ 150 గ్రా॥ చొప్పున బియ్యంను మధ్యాహ్న భోజన పథకంలో ఆహారంగా ఇవ్వడంలో ఈ క్రింది కేంద్రీయ స్థాన కొలత వినియోగించబడింది.

1. మధ్యగతం
2. బాహుళకం
3. సగటు
4. వ్యాప్తి

96. A man sold two of his goats for ₹9900 each. On one he made a gain of 10% and on the other a loss of 10%. Then overall loss percentage is

ఒక వ్యక్తి తన రెండు మేకలను ఒక్కొక్కటి ₹9900కు అమ్మినాడు. అందులో ఒక దానిపై 10% లాభం మరియు మరొక దానిపై 10% నష్టం పొందెను. అయితే మొత్తం మీద అతని నష్ట శాతం

1. 10%
2. 5%
3. 2%
4. 1%

97. $\left\{\left(\frac{1}{2}\text{ of }\frac{4}{5}\right)+\frac{7}{3}\right\}+\frac{4}{5}-\frac{10}{3}=$ ________

$\left\{\left(\frac{4}{5}\text{లో }\frac{1}{2}\right)+\frac{7}{3}\right\}+\frac{4}{5}-\frac{10}{3}=$ ________

1. $\frac{-1}{5}$

2. $\frac{1}{5}$

3. $\frac{-2}{5}$

4. $\frac{2}{5}$

98. $\frac{5}{\sqrt{3}-\sqrt{5}}=$ _____

1. $\frac{5\left(\sqrt{3}+\sqrt{5}\right)}{\sqrt{3}-\sqrt{5}}$

2. $\frac{-5}{2}\left(\sqrt{3}-\sqrt{5}\right)$

3. $\frac{-5}{2}\left(\sqrt{3}+\sqrt{5}\right)$

4. $\frac{5\left(\sqrt{3}-\sqrt{5}\right)}{\sqrt{3}+\sqrt{5}}$

99. The distance of a point P (a, b) from origin is (in units)

మూల బిందువు నుండి P (a, b) బిందువుకు మధ్యదూరం (యూనిట్లలో)

1. $\sqrt{a^2-b^2}$


2. $\sqrt{2a^2-2b^2}$

3. $\sqrt{a^2+b^2}$

4. $\sqrt{2a^2+2b^2}$

100. In the diagram AB//CD, CD//EF and y:z = 3:7 then the value of '$x$' is

ప్రక్క పటంలో AB//CD, CD//EF మరియు y:z = 3:7 అయితే $x$ విలువ




1. 54°
2. 126°
3. 72°
4. 144°

101. $\Delta ABC \sim \Delta DEF$ and their areas are respectively 81cm$^2$ and 144cm$^2$. If BC = 2.7cm then EF = (in cm)

$\Delta ABC \sim \Delta DEF$మరియు వాటి వైశాల్యాలు వరుసగా **81** చ.సెం.మీ మరియు **144** చ.సెం.మీ. BC = 2.7 సెం.మీ. అయితే EF = (సెం.మీ లలో)

1. 3.6
2. 4.8
3. 5.4
4. 4.2

102. If sum of the first 14 terms of an A.P is 1050 and its first term is 10, then 20$^{th}$ term is

ఒక అంకశ్రేణిలో మొదటి పదం **10** మరియు మొదటి **14** పదాల మొత్తం **1050** అయిన **20**వ పదం

1. 100
2. 200
3. 300
4. 400

103. If E and $\overline{E}$ are complementary events then which of the following is <u>TRUE</u>

E మరియు $\overline{E}$ అనునవి పూరక ఘటనలు అయిన క్రింది వాటిలో <u>సత్యమైనది</u>

1. $P(E) + P\left(\overline{E}\right) - 1 = 0$
2. $P(E) + P\left(\overline{E}\right) + 1 = 0$
3. $P(E) - P\left(\overline{E}\right) - 1 = 0$
4. $P(E) - P\left(\overline{E}\right) + 1 = 0$

104. Area of the triangle formed by the points (2,3), (–1,3) and (2,–1) is (in square units)

(2,3) (–1, 3) మరియు (2,–1) బిందువులచే ఏర్పడే త్రిభుజ వైశాల్యం (చదరపు యూనిట్లలో)

1. 2
2. 4
3. 6
4. 8

105. From a well shuffled deck of cards. If we pick a card randomly the probability for it being a red king is

బాగుగా కలపబడిన పేకముక్కల కట్టలో నుండి యాదృచ్ఛికంగా తీసిన ఒక పేక ముక్క ఎరుపు రాజు కార్డు అగుటకు సంభావ్యత

1. $\frac{1}{2}$
2. $\frac{25}{26}$
3. $\frac{1}{13}$
4. $\frac{1}{26}$

106. Points (0, 0), (1,2) , (4,2) and (3,0) form a

1. Parallelogram
2. Rectangle
3. Rhombus
4. Square

**(0,0), (1,2) (4,2)** మరియు **(3,0)** అను బిందువులు ఏర్పరచునది

1. సమాంతర చతుర్భుజం
2. దీర్ఘచతురస్రం
3. సమ చతుర్భుజం
4. చతురస్రం

107. In a certain data distribution table the class intervals are on followed 0-10, 10-20 , 20-30 , 30-40 …….. Then the type of class intervals is

1. Inclusive class intervals
2. Exclusive class intervals
3. Comprehensive class intervals
4. Cumulative class intervals

ఒక పౌనఃపున్య విభాజన పట్టికలో తరగతి అంతరాలు ఈవిధంగా ఉన్నాయి. 0-10, 10-20, 20-30, 30-40 …….. అయిన ఈ తరగతి అంతరాలు ఈ రకమైనవి.

1. విలీన తరగతి అంతరాలు
2. మినహాయింపు తరగతి అంతరాలు
3. సమగ్ర తరగతి అంతరాలు
4. సంచిత తరగతి అంతరాలు

108. Common factor of terms 10pq, 20qr and 30rp

10pq, 20qr మరియు 30rp పదాల ఉమ్మడి కారణాంకం.

1. 10p
2. 20q
3. 10
4. pq

109. If Cot 3A=Tan(A−30°), 0°<A<90°, then the value of Sin A is

Cot 3A=Tan(A−30°), 0°<A<90°, అయితే Sin A విలువ

1. $\frac{\sqrt{3}}{2}$
2. 1
3. $\frac{1}{\sqrt{2}}$
4. $\frac{1}{2}$

110. Identify the correct statement

క్రింది వానిలో సరైనది.

1. $10\times10^{11}=100^{11}$
2. $2^3>5^2$
3. $3^0=(1000)^0$
4. $2^3\times3^2=6^5$

111. The number of lines of symmetry of a polygon having a measure of each of its interior angle is 108° is _____

ప్రతీ అంతర కోణం కొలత $108^{\circ}$ గా గల ఒక బహుభుజి యొక్క సౌష్టవ రేఖల సంఖ్య _____

1. 2
2. 3
3. 4
4. 5

112. A rectangular piece of cardboard is made to rotate speedily with one of its lengths as axis of rotation, forms the following 3D-object to our visualization.

1. Cuboid
2. Cube
3. Cylinder
4. Cone

ఒక దీర్ఘచతురస్రాకార అట్టముక్కను దాని ఒక పొడవును ఆధార అక్షం గా చేసుకొని వేగంగా భ్రమణం చేస్తే ఏర్పడు త్రిమితీయ ఆకృతి.

1. దీర్ఘఘనం
2. సమఘనం
3. స్థూపం
4. శంఖువు

113. The value of Sin 0° + Cos 90° + $\sqrt{2}$ Sin 45° + Cos 45°– Cot 45° is

Sin 0° + Cos 90° + $\sqrt{2}$ Sin 45° + Cos 45°– Cot 45° విలువ

1. 0
2. 1
3. $\sqrt{2}$
4. $\frac{1}{\sqrt{2}}$

114. The total Surface area of a hemispherical object is given as $462cm^2$. Then the radius of the object is

1. 7 cm
2. 8.57 cm (Approximately)
3. 73.5 cm
4. $8.57cm^2$ (Approximately)

ఒక అర్ధగోళాకృతిలో నున్న వస్తువు యొక్క సంపూర్ణతల వైశాల్యం **462** చ.సెం.మీ గా ఇవ్వబడింది. అయిన ఆ వస్తువు వ్యాసార్థం

1. 7 సెం.మీ.
2. 8.57 సెం.మీ. (సుమారుగా)
3. 73.5 సెం.మీ.
4. 8.57 చ.సెం.మీ. (సుమారుగా)

115. Author of the Book ‘DATA’

1. Aristotle
2. Pythagoras
3. Euclid
4. Ptolomy

‘డాటా’ (DATA) అనే గ్రంథ రచయిత

1. అరిస్టాటిల్
2. పైథాగరస్
3. యూక్లిడ్
4. టాలమీ

116. The first step in Herbart’s plan

1. Preparation
2. Presentation
3. Association
4. Generalisation

హెర్బార్ట్ పథకం లోని మొదటి సోపానము

1. సన్నాహం
2. సమర్పణ
3. సంసర్గం
4. సాధారణీకరణం

117. 'The Learner gives examples of different polynomials, depending on the degree of the polynomial'. This relates to the following academic standard

1. Problem-solving
2. Communication
3. Connection
4. Reasoning-Proof

'అభ్యాసకుడు, బహుపది పరిమాణాన్ని బట్టి, వివిధ బహుపదులకు ఉదాహరణలు ఇవ్వడం' అనేది క్రింది విద్యాప్రమాణం

1. సమస్యా సాధన
2. వ్యక్తపరచడం
3. అనుసంధానం
4. కారణాలు చెప్పడం-నిరూపణలు చేయడం

118. This among the following is not related to software for Mathematics Teaching Learning process.

1. Geogebra
2. Arizona
3. Mat lab
4. Bitdefender

క్రింది వానిలో గణిత బోధన అభ్యసన ప్రక్రియకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ కానిది.

1. జియోజీబ్రా
2. అరిజోనా
3. మేథ్ లాబ్
4. బిట్ డిఫెన్డర్

119. ‘Rubric’ is

1. Test tool
2. Assignment tool
3. Scoring tool
4. Robo Campus

‘రూబ్రిక్’ అనేది

1. నికష సాధనం
2. అసైన్‌మెంట్ సాధనం
3. స్కోరింగ్ సాధనం
4. రోబో కాంపస్

120. Properties of ‘Laboratory method’

A) Group skills improve
B) Develops group feeling
C) Suitable to all topics
D) Develops research skills

ప్రయోగశాల పద్ధతి గుణాలు

A) జట్టు నైపుణ్యాలు పెరుగుతాయి
B) సామూహిక భావన పెరుగును
C) అన్నీ శీర్షికలకు అనువైనది
D) పరిశోధన నైపుణ్యాలు పెరుగుతాయి

1. A, B, D
2. A, B, C
3. B, C, D
4. A, C, D

121. In uniform circular motion

1. object moves with uniform speed
2. object moves with uniform velocity
3. Both speed and velocity of an object are uniform
4. Neither speed nor velocity of an object are uniform

సమవృత్తాకార చలనంలో

1. వస్తువు ఏకరీతి వడితో చలిస్తుంది
2. వస్తువు ఏకరీతి వేగంతో చలిస్తుంది.
3. వస్తువు యొక్క వడి మరియు వేగాలు రెండు ఏకరీతిలో ఉంటాయి.
4. వడి మరియు వేగాలు రెండు ఏకరీతితో ఉండవు

122. The value of universal gravitational constant(G) was found by

1. Newton
2. James Chadwick
3. Henry Cavendish
4. Einstein

విశ్వ గురుత్వ స్థిరాంకం విలువ (G)ను కనుగొన్న శాస్త్రవేత్త

1. న్యూటన్
2. జేమ్స్ చాడ్విక్
3. హెన్రీకావెండిష్
4. ఐన్‌స్టీన్

123. The quantities having same units among the following are

1. work and energy
2. work and power
3. energy and power
4. force and pressure

క్రిందివానిలో ఒకే ప్రమాణాలు గల రాశులు

1. పని మరియు శక్తి
2. పని మరియు సామర్థ్యం
3. శక్తి మరియు సామర్థ్యం
4. బలం మరియు పీడనం

124. If the temperature of an object in centigrade scale is t°C and in Kelvin scale is TK then $\frac{T}{t}$ is

ఒక వస్తువు యొక్క ఉష్ణోగ్రత సెంటీగ్రేట్ స్కేలులో t°C మరియు కెల్విన్ స్కేలులో TK అయిన $\frac{T}{t}$ విలువ

1. $\frac{273}{t}$
2. $\frac{t}{273}$
3. $1+\frac{t}{273}$
4. $1+\frac{273}{t}$

125. In Ohm's law V = iR, R depends on

1. potential difference (V)
2. Electric current (i)
3. Both V and i
4. Neither V nor i

ఓమ్ నియమం V = iR, లో R దీనిపై ఆధారపడుతుంది.

1. పొటెన్షియల్ భేధం (V)
2. విద్యుత్ ప్రవాహం (i)
3. V మరియు i రెండూ
4. V పైన కాదు అలాగే i పైన కాదు

126. 'Weber' is the S.I. unit of

1. Magnetic field
2. Magnetic flux
3. Induced current
4. Induced emf

'వెబర్' అనునది దీని S.I. ప్రమాణం

1. అయస్కాంత క్షేత్రం
2. అయస్కాంత అభివాహం
3. ప్రేరిత విద్యుత్ ప్రవాహం
4. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం

127. The compound with molecular formulae $C_5H_{10}$ must contain

1. All single bonds
2. One double bond
3. Two double bonds
4. A triple bond

$C_5H_{10}$ అను ఫార్ములా గల అణువు తప్పనిసరిగా కలిగి ఉండేవి

1. అన్నీ ఏక బంధాలు
2. ఒక ద్విబంధం
3. రెండు ద్విబంధాలు
4. ఒక త్రి బంధం

128. Hema and Prema gave two statements to identify the planets from stars

Hema: Stars twinkle whereas planets do not

Prema: Planets changes their positions with respect to the stars.

The correct option among the following is

1. Hema correct , Prema incorrect
2. Hema incorrect, Prema correct
3. Both Hema and Prema are incorrect
4. Both Hema and Prema are correct

నక్షత్రాల నుండి గ్రహాలను గుర్తించుటకు హేమ మరియు ప్రేమలు రెండు వ్యాఖ్యలు చేసారు.

హేమ: నక్షత్రాలు మిణుకు మంటాయి అయితే గ్రహాలు మిణుకు మనవు

ప్రేమ: నక్షత్రాలపరంగా గ్రహాలు తమ స్థానాలను మార్చుకుంటాయి.

1. హేమ ఒప్పు, ప్రేమ తప్పు
2. హేమ తప్పు, హేమ ఒప్పు
3. హేమ, ప్రేమ ఇద్దరూ తప్పు
4. హేమ, ప్రేమ ఇద్దరూ ఒప్పు

129. An example for a 'liquid in gas' type of solution is

1. Soda water
2. Gel
3. Fog
4. Emulsion

"వాయువులో ద్రవం" రకపు ద్రావణానికి ఒక ఉదాహరణ

1. సోడానీరు
2. జెల్
3. పొగ మంచు
4. ఎమల్షన్

130. Discharge tube experiment: Thomson : : Alpha particle scattering Experiment : ?

1. Neils Bohr
2. John Dalton
3. James Chadvick
4. E. Ruherford

ఉత్సర్గనాళ ప్రయోగం: థామ్సన్ :: ఆల్ఫాకణ పరిక్షేపణ ప్రయోగం: ?

1. నీల్స్‌బోర్
2. జాన్‌డాల్టన్
3. జేమ్స్‌చాడ్విక్
4. ఇ. రూథర్‌ఫర్డ్

131. The number of lone pair of electrons present in the central atom of water molecule is

1. One pair
2. Two pairs
3. Three pairs
4. No pairs

నీటి అణువులోని కేంద్ర పరమాణులో గల ఒంటరి ఎలక్ట్రాన్ జంటల సంఖ్య

1. ఒక జత
2. రెండు జతలు
3. మూడు జతలు
4. జంటలుండవు

132. Few copper turnings are added to zinc sulphate solution. The correct observation is

1. Copper displaces zinc from zinc sulphate.
2. Copper cannot displace zinc from zinc sulphate.
3. Zinc sulphate solution turns to brown.
4. Zinc sulphate solution turns to blue.

జింక్ సల్ఫేట్ ద్రావణానికి కొన్ని రాగి ముక్కలను కలిపారు. దీనికి సంబంధించి సరైన పరిశీలన

1. జింక్ సల్ఫేట్ నుండి జింకును రాగి స్థానభ్రంశం చెందిస్తుంది.
2. జింక్ సల్ఫేట్ నుండి జింకును రాగి స్థానభ్రంశం చెందించదు.
3. జింక్ సల్ఫేట్ ద్రావణం గోధుమ రంగుకు మారును.
4. జింక్ సల్ఫేట్ ద్రావణం నీలి రంగుకు మారును.

133. Find the organisms that have gills

A) Squid B) Crocodile

C) Tortoise D) Octopus

1. A and C
2. B and D
3. B and C
4. A and D

మొప్పలు గల జీవులను గుర్తించండి.

A) స్క్విడ్ B) మొసలి

C) తాబేలు D) ఆక్టోపస్

1. A మరియు C
2. B మరియు D
3. B మరియు C
4. A మరియు D

134. The mode of transmission of “Rust of wheat” disease is

1. Insects
2. Water
3. Seeds
4. Birds

“గోధుమలో కుంకుమ” తెగులు వ్యాప్తి చెందే విధానం

1. కీటకాలు
2. నీరు
3. విత్తనాలు
4. పక్షులు

135 The protected area for conservation of wild life, plant and animal resources and traditional life of tribal is

1. Biosphere reserve
2. Wild life sanctuary
3. National park
4. Reserve forest

వన్యప్రాణులు, వృక్ష జంతు వనరులు మరియు ఆ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన సాంప్రదాయ జీవన పరిరక్షణకు ఏర్పాటు చేయబడిన రక్షిత ప్రాంతం

1. జీవావరణ రిజర్వ్
2. వణ్యప్రాణుల అభయారణ్యం
3. జాతీయ ఉద్యానవనం
4. రిజర్వ్ అటవీప్రాంతం

136. Find the correct match

A) Principles of Geology - Charles Lyell

B) Principles of population - Alfred Russel Wallace

C) Inheritance of acquired characters - Malthus

D) Natural selection - Charles Darwin

1. A and C
2. A and D
3. B and C
4. B and D

సరియైన జతను గుర్తించండి.

A) ప్రిన్సిపల్ ఆఫ్ జియాలజీ - చార్లెస్ లైల్

B) జనాభా సిద్ధాంతం - ఆల్ఫ్రెడ్ రసెల్ వాలెస్

C) ఆర్జిత గుణాల అనువంశిక - మాల్థస్

D) ప్రకృతివరణం - చార్లెస్ డార్విన్

1. A మరియు C
2. A మరియు D
3. B మరియు C
4. B మరియు D

137. The following is not the step taken by Supreme Court to protect Taj Mahal from pollution

1. Ordered industries to switch to LPG
2. Ordered automobiles to switch over to leaded petrol
3. Ordered automobiles to switch to cleaner fuel.
4. Ordered industries to switch to CNG

తాజ్‌మహల్‌ను కాలుష్యం నుండి రక్షించడానికి భారత సుప్రీం కోర్టు చేపట్టిన చర్య కానిది

1. పరిశ్రమలను, LPG వాడటానికి మారాలని ఆదేశించింది.
2. వాహనాలు సీసం గల పెట్రోలు వాడటానికి మారాలని ఆదేశించింది.
3. వాహనాలు కాలుష్యం చేయని ఇంధనాల వాడకానికి మారాలని ఆదేశించింది
4. పరిశ్రమలు CNG కి మారాలి ఆదేశించింది.

138. The cell organelle consists of a system of membrane bound vesicles arranged approximately parallel to each other in states called cisterns.

1. Golgi apparatus
2. Endoplasmic reticulum
3. Mitochondria
4. Centrioles

దాదాపు సమాంతరంగా అమర్చబడి దొంతరలుగా ఉండే సిస్టర్నే అనే కోశాలతో కూడిన త్వచ వ్యవస్థను కల్గి ఉండే కణాంగం

1. గాల్జీ సంక్లిష్టం
2. అంతర్జీవ ద్రవ్యజాలం
3. మైటోకాండ్రియ
4. సెంట్రియోల్

139. Assertion(A): The splitting of water molecule in photolysis occurs in the Dark reaction of photosynthesis.

Reason(R): The photons carry light energy to oxidise the chlorophyll molecule.

1. A and R both are true; R is correct explanation to A
2. A and R both are true; R is not correct explanation to A
3. A is true; R is false
4. A is false; R is true

ప్రకటన (A): నీటి కాంతి విశ్లేషణలో నీటి అణువు విచ్ఛిన్నం చెందడం కిరణజన్య సంయోగక్రియలోని నిష్కాంతి చర్యలో జరుగును.

కారణం (R): పత్రహరిత అణువును ఆక్సీకరణ చేయుటకు కాంతి శక్తిని పోటానులు తీసుకువస్తాయి.

1. A మరియు R రెండూ సత్యం; R, A కి సరైన వివరణ
2. A మరియు R రెండూ సత్యం; R, A కి సరైన వివరణ కాదు
3. A సత్యం; R అసత్యం
4. A అసత్యం; R సత్యం

140. In an experiment the solution turned into pink after adding Diazine green. It indicates

1. Availability of oxygen
2. Short supply of Oxygen
3. Availability of Carbondioxide
4. Short supply of Carbondioxide

ఒక ప్రయోగంలో డయాజీన్ గ్రీన్‌ను కలుపగానే ద్రావణం గులాబి రంగునకు మారినది. ఇది దీనిని సూచిస్తుంది.

1. ఆక్సిజన్ లభ్యత
2. ఆక్సిజన్ కొరత
3. కార్బన్ డై ఆక్సైడ్ లభ్యత
4. కార్బన్ డై ఆక్సైడ్ కొరత

141. Plants stores the waste in the fruits in the form of

1. Raphides
2. Latex
3. Gum
4. Tannins

మొక్కలు వ్యర్థాలను ఫలాలలో ఈ రూపంలో నిల్వ చేస్తాయి.

1. శిలాజ కణాలు
2. లేటెక్స్
3. జిగురు
4. టానిన్‌లు

142. In parthenogenesis, this will develop into a new individuals

1. Unfertilized sperm
2. Fertilized Ovum
3. Unfertilized Ovum
4. Zygote

పార్థినోజెనిసిస్‌లో ఇది నూతన జీవిగా అభివృద్ధి చెందుతుంది.

1. ఫలదీకరణం చెందని శుక్రకణం
2. ఫలదీకరణం చెందిన అండం
3. ఫలదీకరణం చెందని అండం
4. సంయుక్త బీజం

143. The movement shown by Mimosa pudica plant to touch is

1. Thigmotropism
2. Thigmonasty
3. Chemotropism
4. phototropism

మైమోసా పూడికా మొక్క స్పర్శకు చూపే చలనం

1. స్పర్శానువర్తనం
2. స్పర్శతో నాస్టిక్ చలనం
3. రసాయనికానువర్తనం
4. కాంతి అమవర్తనం

144. Match the following

| | | | |
|---|---|---|---|
| A) | Rabbit | i) | Producer |
| B) | Fox | ii) | Tertiary consumer |
| C) | Grass | iii) | Primary consumer |
| D) | Tiger | iv) | Secondary consumer |

క్రింది వానిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A) | కుందేలు | i) | ఉత్పత్తిదారుడు |
| B) | నక్క | ii) | తృతీయ వినియోగదారుడు |
| C) | గడ్డి | iii) | ప్రథమ వినియోగదారుడు |
| D) | పులి | iv) | ద్వితీయ వినియోగదారుడు |

1. A-ii, B-iv, C-iii, D-i
2. A-iii, B-iv, C-i, D-ii
3. A-iv, B-iii, C-i, D-ii
4. A-iii, B-i, C-iv, D-ii

145. If the knowledge of a topic of a subject is imported in a single class and that subject matter is not repeated in any class, then the system of curriculum organization is

1. Concentric approach
2. Topical approach
3. Psychological method
4. Logical order method

ఒక అంశానికి చెందిన పాఠ్యాంశాలకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానం ఒకే తరగతిలో ఇచ్చి, ఆ పాఠ్యాంశాలు ఏ తరగతిలోను తిరిగి బోధించడం జరగకపోతే, ఆ పాఠ్య ప్రణాళిక వ్యవస్థీకరణ విధానం

1. ఏక కేంద్రక విధానం
2. అంశాల పద్ధతి
3. మనో వైజ్ఞానిక పద్ధతి
4. తార్కిక క్రమ పద్ధతి

146. This is not a step in the experiential learning suggested by Kolb and fry

1. Concrete experiences
2. Cognitive training
3. Observation of response
4. Abstraction

కోల్బ్, ఫ్రైలు సూచించిన అనుభవాత్మక అభ్యసనలోని దశలలో లేనిది.

1. మూర్త అనుభవం
2. జ్ఞానాత్మక శిక్షణ
3. ప్రతిస్పందనా పరిశీలన
4. అమూర్తీకరణం

147. A statement that explains actual event or a physical object is

1. Fact
2. Concept
3. Generalization
4. Principle

ఒక భౌతిక వస్తువును లేదా యదార్థ సంఘటనను వివరించే ప్రవచనమే

1. వాస్తవం
2. బోధన
3. సాధారణీకరణం
4. సూత్రం

148. "Explain the factors responsible for the pollution of Kolleru Lake"

Above question is related to this academic standard

1. Conceptual understanding
2. Information skills and project works
3. Asking questions and making hypothesis
4. Application to daily life, concern to biodiversity

"కొల్లేరు సరస్సు కాలుష్యానికి కారణం అయ్యే కారకాలను వివరించండి"
పై ప్రశ్న ఈ విద్యా ప్రమాణానికి సంబంధించినది

1. విషయావగాహన
2. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు
3. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం
4. నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యం పట్ల సానుభూతి కలిగి ఉండటం

149. Plan for lecture demonstration hall was suggested by

1. VNP. Sri Vasthava
2. R.H. White house
3. NCERT, Delhi
4. VITM, Bangalore

ఉపన్యాస ప్రదర్శనశాల ప్రణాళికను సూచించినది

1. VNP. శ్రీ వాస్తవ
2. R.H. వైట్ హౌస్
3. NCERT , ఢిల్లీ
4. VITM, బెంగుళూరు

150. According to the NCF-2005 guidelines, the curriculum should be meaningful to the knowledge level of the learners and should not contain false trivialities and incompetent elements. The validity this shows is

1. Cognitive validity
2. Content validity
3. Process validity
4. Historical validity

NCF-2005 సూచనల ప్రకారం విద్యా ప్రణాళిక అభ్యాసకుల జ్ఞాన పరిధికి సరిపోయేవిధంగా అర్థవంతంగా ఉండాలే తప్ప అల్ప ప్రాధాన్యం, సామర్థ్యరహితమైన అంశాలు ఉండకూడదు. దీనిని సూచించే ప్రమాణం

1. జ్ఞాన ప్రమాణం
2. విషయ ప్రామాణం
3. ప్రక్రియ ప్రామాణం
4. చారిత్రక ప్రామాణం